**Eenadu, Hyderabad, July 28 2012**

# విజ్ఞానం పదునైన ఆయుధం

## టీసీఎస్ క్విజ్ విజేతలకు బహుమతులు అందించిన పొన్నాల

**న్యూస్‌టుడే, నారాయణగూడ:** కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో అంతర్ పాఠశాలల 'టీసీఎస్ ఐటీ విజ్' పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఇందులో శ్రీచైతన్య కళాశాల మొదటిస్థానం సాధించగా చిరక్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలు డిసెంబరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వెళతారని నిర్వాహకులు ప్రకటించారు. వీరికి బహుమతులు అందజేసిన ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ విజ్ఞానం పదునైన ఆయుధమని అన్నారు. ఐటీ రంగంలో భారతీయులు ఎక్కువగా రాణిస్తున్నారని అన్నారు. టీసీఎస్ రీజినల్ హెడ్ వి.రాజన్న తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పొన్నాల